# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

భువనగిరి అర్బన్, జనవరి 3: భువనగిరి పట్టణంలో 28వ వార్డులో ఆర్డీఓ అమరేందర్, 1వ వార్డులో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, హన్మాపురం, బస్వపురం గ్రా మాల్లో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ బీరు మల్లయ్య దరఖాస్తులను స్వీకరించారు.


భువనగిరి ఒకటో వార్డులో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి


చౌటుప్పల్ : ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

- చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని 12,13వార్డుల్లో ప్రజా పాలన బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇందుకోసం ప్రతి వార్డులో 4 ప్రత్యేక కౌంటర్లు, హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ జగన్నాథరావు, ప్రత్యేకాధికారి పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు తాడూరి శిరీషాపరమేశ్, సుల్తాన్ రాజు పాల్గొన్నారు.


రామన్నపేట: కక్కిరేణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ జ్యోతి

- రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో జరిగిన ప్రజా పాలనలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.
- భూదాన్ పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి, పెద్ద రావులపల్లి, మున్సిపాలిటీ పరిధిలోని 5, 8, వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాల న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ వీరాబాయి మండల ఇన్‌చార్జి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ 6వ తేదీ లోపు దరఖాస్తులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అందజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు బాతుక లింగస్వామి, సామల మల్లారెడ్డి, సర్పంచులు గోడల ప్రభాకర్, మట్ట బాలమణి సుదర్శన్, పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

- ఈ నెల 31 వరకు ఆపరేషన్ స్మైల్‌ను సమన్వయంతో నిర్వహించాలి
- సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి అర్బన్, జనవరి 3: బాలల పరిరక్షణ కోసం చేపట్టిన ఆపరేషన్ స్మైల్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్‌పై పోలీసు, విద్య, వైద్య, కార్మిక, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలల సంక్షేమ సమితి అధికారులు, సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ జిల్లాలో జనవరి 1 నుంచి 31వ వరకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేసి తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న బాలలను అక్రమ రవాణాకు, నిరాదరణకు గురవుతున్న బాలలను గుర్తించి వారి పునరావసరం కల్పించేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంపై భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట డివిజన్లు మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క బృందంలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, నలుగు పోలీసు కానిస్టేబుళ్లు, ఒక లేబర్ ఆఫీసర్ బాలల పరిరక్షణ అధికారి, చైల్డ్ లైన్ అధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధితో కూడిన బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. బాలలు వివక్షకు గురవుతున్న ప్రాంతాలను గుర్తించి, పిల్లల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనాథ పిల్లల రక్షణ కోసం మనం ఉన్నామనే భావన వారిలో కలిగించాలని, వారిలో భయాన్ని పోగొట్టేలా, ప్రేమతో వారి పట్ల మన చర్యలు ఉండాలని సూచించారు.

అలాగే అందరికీ బాలల చట్టాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ బండారు జయశ్రీ, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.వెంకటరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, సభ్యులు శివరాజ్, మల్లేశ్, ఇస్తారి, బాల రక్షభవన్ కో-ఆర్డినేటర్ చందనేశ్వరి, బాలల పరిరక్షణ అధికారి సైదులు, కో-ఆర్డినేటరు దశరథ, ఎన్‌జిఓ శివలింగం, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు మొయినుద్దీన్, ప్రవీణ్, విద్యాశాఖ ఏఎంఓ శ్రీనివాస్, వైద్య శాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వేధించిన ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

భువనగిరి అర్బన్, జనవరి 3: భువనగిరి పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థినికి అసభ్యకర మేసేజ్‌లు పెడుతున్న ఉపాధ్యాయుడిని కుటుంబ సభ్యులు బుధవారం దేహశుద్ధి చేశారు. స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు సంజయ్‌కుమార్ అదే పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినికి కొన్ని నెలలుగా అసభ్యకర మేసేజ్‌లు పంపుతూ వేధిస్తున్నాడు. ఈ క్రమంలో విద్యార్థిని విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం వారు ఉపాధ్యాయుడు, పాఠశాల యాజమాన్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉపాధ్యాయుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని బాలల హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

చౌటుప్పల్, జనవరి 3 : అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను తంగడపల్లి గ్రామంలో బుధవారం ఊరేగించారు. స్థానిక ఇంద్రపాల ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు,కౌన్సిలర్ ఆలె నాగరాజు, ఉబ్బు వెంకటయ్య పాల్గొన్నారు.

## 12 నుంచి జిల్లా స్థాయి గ్రామీణ క్రీడా పోటీలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాలకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్ జనవరి 3 : క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని యువజన సంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో నిర్వహించే క్రీడా పోటీల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జిల్లా స్థాయి గ్రామీణ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయి మహిళా, పురుషులకు క్రీడా పోటీలు కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, వ్యాసరచన, డ్రా యింగ్, క్యారమ్ బోర్డు, గిల్లిదండ, పతంగుల పోటీ, రింగ్‌బాల్, చెస్ తాడు బొం గరం, బెచ్చల ఆట వంటి పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు జనవరి 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు టీములు, వ్యక్తిగత పోటీదారులు 9866 36426, 891 912 0256 నంబర్‌లో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే భువనగిరి పట్టణంలోని బొమ్మాయిపల్లి చౌరస్తా సమీపంలో గల జిట్టా బాలకృష్ణారెడ్డి పార్లమెంట్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు క్రీడాకారులకు భోజన, వసతి సదుపాయం ఉంటుందని, 16 ఏళ్లు నిండిన క్రీడాకారుల మాత్రమే అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, సభ్యులు రత్నపురం శ్రీనివాస్, కరణ్, చంద్రశేఖర్, చంద్రయ్య, లక్ష్మీ నారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

## దవాఖానకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల అందజేత


సూపరింటెండెంట్‌కు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందిస్తున్న హెచ్‌పీసీఎల్ అధికారి నాగ అయ్యప్ప

రామన్నపేట, జనవరి 3: హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్‌లైన్ ఘట్‌కేసర్ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ వీరన్న మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి సంవత్సరం హెచ్‌పీసీఎల్ దవాఖానకు సాయం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ శ్వేతాప్రియాంక, హెచ్‌పీసీఎల్ అధికారి నాగ అయ్యప్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ పరిరక్షణకు కృషి

- టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్



మావేశంలో మాట్లాడుతున్న చిట్టిపోలు శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి జనవరి 3: చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. భక్త మార్కండేయ స్వామి టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 46వ మహాసభలో ఆయన మాట్లాడారు. చేనేత వస్త్రాలు ప్రింట్ కాకుండా అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి అందరూ పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, చేనేత నాయకులు కర్నాటి ధనుంజయ, భారత వాసుదేవ్, భారత లవ కుమార్, బడుగు చండీకేశ్వర్, కర్నాటి వెంకట బాలసుబ్రహ్మణ్యం, సీత శ్రీరాములు, ఎన్నం శివకుమార్, సురపల్లి రమేశ్, భోగ విష్ణు, మెరుగు శశికళ, గంజి యుగేంధర్, సూరపల్లి రాము, కర్నాటి బాలరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి : డీఈఓ నారాయణ రెడ్డి

భువనగిరి సిటీ, జనవరి 3: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని డీఈఓ నారాయణరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోనీ బీచ్ మహల్లా హై స్కూల్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేపాక ఉమ, ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి గవ్వ జ్యోతి, రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ పాల్గొన్నారు.


నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

### అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేయించాలి

భువనగిరి అర్బన్: ప్రైవేటు పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయించాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డీఈఓ నారాయణరెడ్డి, పట్టణ ఎస్ఐ సుధీర్‌కృష్ణకు బుధవారం వేర్వేరుగా వినతి ప్రతాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో విద్యాభోదన చేయడానికి బీఈడీ, పీజీ, టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసిన వారిని ఉపాధ్యాయులుగా నియమించుకోవాలని కోరారు. పట్టణంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో జరిగిన సంఘటన మరల జరగకుండా చూడాలని, నిదింతుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆవేజ్‌చిస్తీ, పడిగెల ప్రదీప్, కొల్లూరి రాజు, మధు, నవీన్, శరత్, ప్రణిత్, వరుణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

చిట్యాల, జనవరి 3 : మండలంలోని ఏపూరు,పేరెపల్లి గ్రామాల్లో దివీస్ లేబోరేటరీస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు,స్కూల్ బ్యాగ్స్, పాదరక్షలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచులు పాలెం మాధవి, అంతటి వెంకటేశ్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.